

# జై భీమ్

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 01 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 02, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# సారూ.. మాకు న్యాయం చేయండి

**సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్న హెూంగార్డుల సంఘం బాధ్యులు**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్నికై ఎక్కడున్నోళ్ళు అక్కడే నిలిచిపోయారు**

**ఇరు రాష్ట్రాల ఏర్పాటు శాశ్వత సమయం పూర్తి అయిపోయినది**

**హెూంగార్డుల కుటుంబాల జీవితాలు వేదన పడుతున్నాయి**

**హెూంగార్డుల పిల్లల విద్యకు స్థానికేతర ముద్రపడే ఆస్కారం ఉంది**

**కానిస్టేబుల్ అర్హత వయస్సు వయో పరిమితి అందుకోలేకపోతున్నారు**

**హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ**

**సివి ఆనంద్ ఐపీఎస్ హెూంగార్డులను ఆదుకోండి**

**తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ హెూంగార్డులకు సాయపడండి**

**బడ్జెట్ లేమీలో పనిచేస్తున్నాం కుటుంబాలు గడవనీకే కష్టమవుతుంది**

**సొంత రాష్ట్రాల్లో పనిచేస్తే కుటుంబాలతోపాటు, స్థానికత లాభాలు పొందుకోగలం : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

చిన్న ఉద్యోగులైన హెూంగార్డులను కనికరించాలని అది కేవలం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వల్ల మాత్రమే సాధ్యమవుతుందని డాక్టర్ బరిగెల శివ కోరారు. 2014 ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హెూంగార్డు ఉద్యోగాలకు ఎన్నిక చేయబడిన చిరు ఉద్యోగులైన హెూంగార్డులు ఇరు రాష్ట్రాల ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని హెూంగార్డులు ఆంధ్రాలో అదే తరహాలో ఆంధ్రాలోని హెూంగార్డులు తెలంగాణలో పనిచేస్తూ సుమారుగా 12 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో కుటుంబాలకు దూరంగా ఉంటూ హెూంగార్డు ఉద్యోగాలను విశ్వాస భరితంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. తెలంగాణలో 30 వేల జీతంతో ఆంధ్రాలో 21 వేల జీతంతో పనిచేస్తున్న ఇరు రాష్ట్రాల హెూం గార్డులకు వృత్తిపరంగా తీవ్రమైన అన్యాయం జరుగుతుందని బాధపడు తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్నికైన హెూంగార్డులకు స్థానికేతర విముక్తి కల్పించాలని అది కేవలం ఇరు రాష్ట్రాల సీఎంలు చిన్న సూచన పాటి నిర్ణయంతో ప్రక్రియ పూర్తయ్యే ఆస్కారం ఉందన్నారు. హైదరాబాదు లాంటి మహానగరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 10 సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికిని 2

- మిగతా 2లో..




## దేశంలోనే 7వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా శామీర్‌పేట పీఎస్

**ప్రతి సంవత్సరం 10 ఉత్తమ పోలీస్ స్టేషన్‌ల ఎంపిక**

**మొదటి పది పోలీస్ స్టేషన్‌లను ఎంపిక చేసిన హెూంశాఖ**

**అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా ఘాజీపూర్ ల్యాండ్‌ఫీల్ పీఎస్**

2



## లండన్‌లో లలిత్ మోదీ బర్త్‌డే పార్టీ

**సందడి చేసిన విజయ్ మాల్యా**

**లండన్‌లో ఘనంగా లలిత్ మోదీ 63వ పుట్టినరోజు వేడుకలు**

**మేఫెయిర్‌లోని ఖరీదైన క్లబ్‌లో అట్టహాసంగా జరిగిన పార్టీ**

**పార్టీకి హాజరైన లలిత్ మోదీ స్నేహితుడు విజయ్ మాల్యా**

6



## పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

**20 రోజుల నుంచి 15 రోజులకు పార్లమెంటు సమావేశాల కుదింపు**

**సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం కనిపించడం లేదన్న శివసేన ఎంపీ ప్రియాంక**

**పార్లమెంటులో చర్చను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందన్న కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్ పుత్**

4

## కేయూలో పదవులు పంచుకుంటున్నారు

**పదవుల పాకులాట పరిపాలనపై పెద్ద భారంల మారుతుంది**

**అనుకూల వ్యక్తులకు పెద్ద పదవులు**

**పాలన అధికారులకు నచ్చితే ఒకలా నచ్చకపోతే మరోలా**

**సంవత్సర కాలమే కొనసాగిస్తామని చెప్పిన మాట ఉత్తదేనా!**

**అధికార దుర్వినియోగానికి పాల్పడేటోళ్ళే పెద్ద పదవిలో ఉంటున్నారు**

**కీచకుల కోసం ప్రత్యేక పదవులు**



కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:

ఏ వ్యవస్థలోనైనా పదవుల కోసం పాకులాడడం, పోట్లాడటం, పైరవీలు చేయడం ఎక్కువగా జరుగుతుండడం చూస్తూ ఉంటాం అలాంటిది కాకతీయ విశ్వవిద్యాలయంలో అధికార పదవుల కోసం అనేకరకాల ప్రయత్నాలు చేస్తూ అధికార పదవులు దక్కించుకోవడం కోసం తీవ్రమైన రాజకీయ పైరవీలతోపాటు పాలనధికారులకు సన్నిహితంగా ఉంటున్న ముఖ్యమైన వ్యక్తులతో చెప్పించుకుంటూ అధికార పదవులు దక్కించుకుంటున్నారు. అలాంటి సందర్భంలోనే ప్రస్తుత పీసీ ఆచార్య ప్రతాపరెడ్డి ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం కేయూలో అధికార పదవులను దక్కించుకున్న పాలన అధికారులను సంవత్సర కాలం పాటు మాత్రమే కొనసాగిస్తామని రొటీన్ పద్ధతులలో మిగతా వాళ్ళకు అవకాశాలు కల్పిస్తూ విశ్వవిద్యాలయ పరిపాలన అభివృద్ధి పరుస్తామని పలు సందర్భాల్లో ఒక్కానించి చెప్పినప్పటికీ ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయంలో గత రిజిస్ట్రార్

- మిగతా 2లో..

# సారూ....మాకు సాయం చేయండి

మొదటి పేజీ తరువాయి

జూన్ 2024తో అట్టి ప్రక్రియ పూర్తవడంతో ఇరు రాష్ట్రాల ఏర్పాటు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు.రెండు రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగులు ఏ రాష్ట్రానికి చెందినవారు ఆ రాష్ట్రానికి అధికారికంగా మార్చబడినప్పటికిని ప్రభుత్వ నుండి ఎలాంటి లాభాలు ఆశించకుండా కేవలం చిన్న జీతంతో పనిచేస్తున్న హోంగార్డులు మాత్రం ఎక్కడి ఉద్యోగులు అక్కడనే విధులు నిర్వహిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.హోంగార్డుగా రెండు సంవత్సరాలు ఉద్యోగం పూర్తి చేసుకున్న ప్రతి హోంగార్డుకు తెలంగాణ రాష్ట్రంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించడం కోసం ఉద్యోగ వయోపరిమితి 45 సంవత్సరాలకు పెంచబడగా అదేతరహాలో ఆంధ్రాలో 35 సంవత్సరాల వరకు పెరిగిందన్నారు.ఇటు తెలంగాణలో అటు ఆంధ్రాలో కానిస్టేబుల్ ఉద్యోగ నియామక ప్రక్రియలు అత్యధిక సంఖ్యలో నియమించబడుతుండగా స్థానికేతర అనే ఒకే ఒక్క కారణంతో ఇటు తెలంగాణలో అటు ఆంధ్రాలో పనిచేస్తున్న ఇరు రాష్ట్రాల హోంగార్డులు తీవ్రంగా నష్టపోతున్నారని వాళ్లను ఇప్పటివరకు ఆదుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఆంధ్ర నుంచి తెలంగాణకు రావలసిన హోంగార్డులు సుమారు 200 మంది ఉండగా తెలంగాణ నుండి వెళ్లవలసిన హోంగార్డులు సుమారుగా 300 ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం అన్నారు.12 సంవత్సరాలుగా స్థానికేతరతను కోల్పోతున్న హోంగార్డుల జీవితాలను తక్షణమే బాగు చేయాల్సిన బాధ్యత ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలతో పాటు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల ఉన్నత పోలీసు అధికారులపై తప్పకుండా ఉంటుందన్నారు.చిన్న స్థాయి ఉద్యోగులు అయినప్పటికిని ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు ఎక్కడ తలవంపులు లేకుండా ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులను ఆదుకొని తీరాలన్నారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఒక్క నిమిషం కనికరిస్తే చాలు ఇరు రాష్ట్రాల్లో పనిచేస్తున్న హోంగార్డులకు ఎంతో మేలు జరుగుతుందని హోంగార్డుల సంఘం బాధ్యులు వాళ్ల గోడును వెలబుచ్చుకుంటున్నారన్నారు.నాన్ లోకల్ స్థానాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలను అందుకోలేక ఎంతో వేదన పడుతున్నారని గుర్తు చేశారు.దానికి తోడు చిరు ఉద్యోగులు అయినందున ప్రభుత్వం నుండి రావలసిన టిఏలు గాని డీఎల్ గాని ఎలాంటి ఉద్యోగ బెనిఫిట్స్ రావడం లేదన్నారు.ఇరు రాష్ట్రాల హోంగార్డులకు స్థానికత కల్పించడం కోసం హోంగార్డులను సొంత స్థానాలకు సొంత రాష్ట్రాలకు మార్చడం వల్ల ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు ఎలాంటి ఆర్థికపరమైన భారం ఉండదని గుర్తు చేశారు పైగా హోంగార్డుల కుటుంబాలను స్వయంగా ప్రభుత్వాలే ఆదుకున్న వాళ్ళు అవుతారని చెప్పారు.20 సంవత్సరాలుగా హోంగార్డుల సర్వీసులు పూర్తిచేసుకున్న హోంగార్డులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నారన్నారు.25 సంవత్సరాలుగా మార్పు కోసం పరితపిస్తూనే ఉన్నారని గుర్తు చేస్తూ ఇటు తెలంగాణ అటు ఆంధ్ర సీఎంలు సమన్వయ సయోధ్యతో రాష్ట్రాలను పాలిస్తున్నందున ఇరు రాష్ట్రాల హోంగార్డుల మార్పు అనివార్యానికి పెద్దగా ఇబ్బంది ఏమీ ఉండకపోవచ్చని గుర్తు చేశారు.20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న స్థానికేతర ముద్ర పడాల్సిందేనానంటూ హోంగార్డులు మనోవేదనకు గురవుతున్నారని గుర్తు చేశారు.హోంగార్డుల పిల్లల విద్యా భవిష్యత్తుపై ఎంతో మనోవేదన చెందుతున్నారని ప్రస్తుతం ఇరు రాష్ట్రాల్లో విద్యావిధానాలు అకట్టుదిట్టమైన చట్టాల మధ్య సాగుతుండగా హోంగార్డుల పిల్లల విద్యా భవిష్యత్తు అంధకారంలో పడే ఆస్కారం పుష్కలంగా ఉన్నాయన్నారు.తెలంగాణ, ఆంధ్ర ఇరు ప్రాంతాలకు చెందిన హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో పాటు ఇరు రాష్ట్రాల డీజీపి లు సీఎంలను ఒప్పించే బాధ్యత తీసుకొని హోంగార్డుల కుటుంబాలలో వెలుగులు నింపాలని తెలిపారు.

**మాకు సత్వర న్యాయం చేయండి..**

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో స్థానికేతరను అనుభవిస్తూ హోంగార్డులుగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల బాధితుల సంఘం నాయకుడు నారాయణరెడ్డి హోంగార్డుల తరపున జై భీమ్ సంస్థకు వాళ్ళ పడుతున్న బాధను వ్యక్తపరిచారు.నారాయణరెడ్డి మాట్లాడుతూ పెద్ద ఉద్యోగులకు ప్రభుత్వాలు అధికారికంగా స్థానికతను కల్పిస్తూ ఉద్యోగ భద్రతను ఉద్యోగ బాధ్యతను కల్పిస్తూ ఇరు రాష్ట్రాల ఉద్యోగులను మార్చి వాళ్లకు న్యాయం చేస్తూ సహాయపడ్డారని తెలిపారు.సొంతప్రాంతాలకు వెళ్లాలనుకోవడంలో బలమైన ప్రధాన కారణాలను తెలియజేస్తూ కేవలం హోంగార్డుల పిల్లల విద్యపై భవిష్యత్ ప్రభావం పడకూడదని ఏకైక కారణంతో సొంత రాష్ట్రాలలో ఉద్యోగం చేయడానికి సహాయపడాలని ప్రభుత్వాలను పోలీసు ఉన్నతాధికారులను కోరడమయితున్నదని తెలిపారు.ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో పనిచేస్తున్న హోంగార్డులు కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందుకోలేక స్థానికేతర పేరు మీద తీవ్ర అన్యాయాన్ని అనుభవిస్తున్నారని దానితోపాటు ఉద్యోగ వయోపరిమితి సడలింపుకు అర్హత పొందలేకపోతున్నామని తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశాడు.సంఘం బాధ్యులంగా ఇరు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులతో పాటు కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి స్థాయి లాంటి నాయకులకు మా సమస్యపై విన్నవించుకున్నామని దానికోసం మాకు సహాయపడుతున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు.ప్రస్తుతం ప్రభుత్వాల నుండి సహాయం కోసం ఆత్రుతంగా ఎదురుచూస్తున్నామని తెలిపారు.ఇరు రాష్ట్రాల నాయకులతోపాటు పోలీసు ఉన్నతాధికారులు మా జీవితాలకు రక్షణ మార్గాలు కల్పిస్తూ దారి చూపాలని వేడుకున్నారు.

# కేయూలో పదవులు పంచుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి

అక్రమంగా నియమించిన అధికార పదవులన్నీ ప్రస్తుతం కొనసాగుతున్నాయని సంవత్సర కాలం పాటు గడిచిన పాలన అధికారులకు కూడా రెన్యువల్ ఆర్డర్లను మంజూరు చేస్తూ పాలన అధికారాలలో భాగస్తులను చేస్తున్నారని దానివల్ల కేయూలో ఎక్కువగా అవినీతి జరుగుతుందని తెలుస్తున్నట్లుగా ఉంది.పాలన అధికారులకు నచ్చిన వ్యక్తులు ఎన్ని అవినీతి అక్రమాలు చేసిన ఎన్ని కీచక పనులు చేసిన పదవులకు మాత్రం డోకా లేకుండా పోతుండడం కాకతీయ విశ్వవిద్యాలయం పాలనను ప్రశ్నార్థకంలో నెట్టివేస్తుంది. వీసీ రిజిస్ట్రార్ల చుట్టూ అవినీతి అక్రమార్కులు ఈ మధ్యకాలంలో కీచకుడు ప్రతిరోజు చెక్కర్లు కొడుతూ పరిపాలన పనుల మీద ఫోటోలకు ఫోజులిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉన్నత అధికారుల దగ్గర మాదే నడుస్తుందంటూ తెగ బిల్డప్పులు కొడుతుండడం విద్యార్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రధానంగా కేయూలో వేయబడుతున్న కమిటీలలో అవినీతి అధికారుల పేర్లనే మార్చి.. మార్చి ఎక్కువగా వేస్తూ మీ లెక్కలు మీరే తేల్చుకొని మూసి వేసుకోండనే క్రమంలో కమిటీలు వేయబడుతుండడం చాలా విచారకరంగా ఉంది.కేయూ పరిపాలనను పకడ్బందీగా నడిపించాలనుకుంటున్న వీసీ రిజిస్ట్రార్ కీచకుల చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయి అలాంటి కీచకులకే పెద్ద పీట వేస్తున్నారని విశ్వవిద్యాలయంలో పెద్ద ఎత్తున చర్చలు నడుస్తున్నాయి.ప్రస్తుతం కేయూలో కొనసాగుతున్న పాలన అధికారులలో నిజాయితీపరులు ఎవరైనా ఉన్నారా అంటూ విద్యార్థులు సూటిగా ప్రశ్నించే రోజులు తలెత్తబడుతున్నాయి.ఉన్నతాధికారులు ఇచ్చిన మాట ప్రకారం పాలన అధికారులను మారుస్తూ పరిపాలన కొనసాగిస్తారా అవినీతిపరులకే పెద్ద పీట వేస్తారా వేచి చూడాల్సి ఉంది. అటోళ్లను ఇటు ఇటోల్లను అటూ మార్చడం తప్ప విశ్వవిద్యాలయం కొరకు ప్రయాసపడి పనిచేసే నిజాయితి కలిగిన వ్యక్తులను మాత్రం పాలనాధికారులుగా కొనసాగించుటకు విముకథ చూపిస్తున్నారు.అన్ని విషయాలలో కట్టుదిట్టమైన నిర్ణయాలను పాటిస్తున్న వీసీ రిజిస్ట్రార్ పాలన అధికారులను నిర్ణయించే విషయంలో ఎందుకు విఫలమవుతున్నారు.ఇకనైనా ఆలోచిస్తారా పాత ధోరణినే పాటిస్తారా వేచి చూడాలి.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 4 డిఫరెంట్లీ ఎబెల్డ్ దినోత్సవం

**స్పోర్ట్స్ బోర్డులో క్యారమ్స్, చెస్ పోటీలు**

**డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం**

**హన్మకొండ, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ డిఫరెంట్లీ ఎబెల్డ్ దినోత్సవం (డిసెంబర్ 4)ను పురస్కరించుకుని, కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ డిఫరెంట్లీ ఎబెల్డ్ సెల్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డులో క్యారమ్స్, చెస్ పోటీలు డిసెంబర్ 2వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి ప్రారంభమవుతాయని సెంటర్ ఫర్ డిఫరెంట్లీ ఎబెల్డ్ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. డిఫరెంట్లీ ఎబెల్డ్ విభాగానికి చెందిన బోధనా సిబ్బంది, బోధనేతర ఉద్యోగులు, పరిశోధక విద్యార్థులు, సాధారణ విద్యార్థులు ఆసక్తిగా పాల్గొనాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో క్యాంపస్‌హాస్టల్ క్రమశిక్షణ కోసం కొత్త మార్గదర్శకాలు

**రిజిస్ట్రార్ సర్క్యులర్ విడుదల**

**హన్మకొండ, డిసెంబర్ 1, 2025(జై భీమ్ న్యూస్)**

క్యాంపస్ మరియు హాస్టల్ ప్రాంగణాల్లో ఇటీవల కనిపించిన నియమాలు–నిబంధనలకు విరుద్ధ కార్యకలాపాల నేపథ్యంలో, కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులు మరియు పరిశోధనా విద్యార్థులందరికీ క్రమశిక్షణ, భద్రత, శాంతిని కాపాడే దిశగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కీలక మార్గదర్శకాలతో కూడిన సర్క్యులర్ విడుదల చేశారు. ఈ సూచనలు తక్షణం అమలులోకి వస్తాయని ఆయన తెలిపారు.సర్క్యులర్ ప్రకారం, అకడమిక్ బ్లాక్‌లు, కారిడార్లు, మార్గాలు లేదా క్యాంపస్ ప్రాంగణంలోని ఏప్రాంతంలోనైనా బర్త్‌డే వేడుకలు, వ్యక్తిగత కార్యక్రమాలు కఠినంగా నిషేధించబడ్డాయి. అదేవిధంగా విద్యార్థులు ఫుట్‌పాత్‌లు, బహిరంగ ప్రదేశాలు, ముఖ్యంగా క్యాంపస్ గేట్ల వద్ద రాత్రి 9 గంటల తర్వాత గుమిగూడటం, కూర్చోవడం, తిరగడం పూర్తిగా నిషేధం. హాస్టల్ నిబంధనల విషయంలో మరింత కఠినతరం చేస్తూ, హాస్టల్‌కు నమోదు కాని విద్యార్థులు ఒక వారం లోపు హాస్టల్‌లను ఖాళీ చేయాలి. అనధికారిక బసను తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. హాస్టల్ గదుల్లో లేదా ప్రాంగణంలో బయటి వ్యక్తులను ఉండనివ్వడం, సహకరించడం వంటి చర్యలకు కఠిన క్రమశిక్షణా చర్యలు తప్పవని సర్క్యులర్ స్పష్టం చేసింది. హాస్టల్ బోర్డర్లు ఎప్పటికప్పుడు తమ ఐడి కార్డులను వెంట ఉంచుకోవడం తప్పనిసరి. ఈ సూచనలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో విశ్వవిద్యాలయం తీవ్రంగా స్పందించి కఠిన చర్యలు తీసుకుంటుందని రిజిస్ట్రార్ హెచ్చరించారు. క్యాంపస్‌లో శాంతి, భద్రత, క్రమశిక్షణను సమర్థంగా కొనసాగించేందుకు ఈ సర్క్యులర్ కీలక చర్యగా ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి

**కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించిన మెపా తెలంగాణ**

**పోలీస్ కృష్ణయ్య జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి**

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని. మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.సోమవారం పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 16 వ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని మెపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు జవహర్ నగర్ సెంటర్, ఎన్ జి ఓ ఎస్ వరకు వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన అనంతరం కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...తెలంగాణ అమరవీరులను ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో నష్టపోయిన యువతకు ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్, మట్టపల్లి సాంబయ్య, కేశబోయిన కోటేశ్వర్ ముదిరాజ్, మత్స్యశాఖ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, మట్టపల్లి జగన్, చిరబోయిన అంజన్ రావు ముదిరాజ్, ప్రశాంత్, రాజు, బండి శ్రీను, జనగాం శ్రీను, రామకృష్ణ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దేశంలోనే 7వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా శామీర్‌పేట పీఎస్

**హైదరాబాద్, డిసెంబర్ 1 (జై భీమ్ న్యూస్) :**

దేశంలోని ఏడో ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతమైన శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు చోటు దక్కింది. కేంద్ర హోంశాఖ ఏటా దేశవ్యాప్తంగా అత్యుత్తమంగా పనిచేసిన మొదటి 10 పోలీస్ స్టేషన్లను ఎంపిక చేస్తుంది. ఈ క్రమంలో, ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో నిలవగా, శామీర్‌పేట పోలీస్ స్టేషన్ సైతం టాప్ టెన్ జాబితాలో చోటు దక్కించుకుంది. ఈ సందర్భంగా మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ పురుషోత్తం, ఏసీపీ బాలగంగిరెడ్డి... శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు. దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌ల పనితీరు, రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వక ప్రవర్తన, ఫిర్యాదుల సత్వర పరిష్కారం, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, పచ్చదనం, సిబ్బంది పనితీరు వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర హోంశాఖ ర్యాంకులు కేటాయిస్తుంది.

## హైదరాబాద్ మెట్రోలో సెక్యూరిటీ గార్డులుగా 20 మంది ట్రాన్స్‌జెండర్లు

**భద్రతా సిబ్బందిగా ట్రాన్స్‌జెండర్లకు కీలక బాధ్యతలు**

**శిక్షణ పూర్తి చేసుకుని సోమవారం నుంచి విధుల్లోకి**

**మహిళల భద్రత, సామాజిక సాధికారతకు పెద్దపీట**

**తెలంగాణ ప్రభుత్వ సమ్మిళిత విధానాలకు అనుగుణంగా చర్యలు**

**హైదరాబాద్, డిసెంబర్ 1 (జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ మెట్రో రైల్ సామాజిక సమ్మిళితత్వం దిశగా ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సమాజంలో సమాన అవకాశాలు కల్పించే లక్ష్యంతో 20 మంది ట్రాన్స్‌జెండర్లను భద్రతా సిబ్బందిగా నియమించింది. ప్రత్యేక శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వీరంతా సోమవారం నుంచి ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లు, రైళ్లలో తమ విధులను ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ సమ్మిళిత విధానాలు, అణగారిన వర్గాల సాధికారతకు అనుగుణంగా ఈ నియామకాలు చేపట్టినట్లు హైదరాబాద్ మెట్రో యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతిరోజూ సుమారు 5 లక్షల మంది ప్రయాణించే హైదరాబాద్ మెట్రోలో దాదాపు 30 శాతం మంది మహిళలే ఉంటారు. వారి భద్రత, సౌకర్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నియామకాలతో భద్రతా వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని యాజమాన్యం విశ్వాసం వ్యక్తం చేసింది. కొత్తగా విధుల్లో చేరిన ఈ సిబ్బంది మెట్రో స్టేషన్లలోని సాధారణ ప్రాంతాలతో పాటు, ప్రత్యేకంగా మహిళల కోసం కేటాయించిన కోచ్‌లలో భద్రతను పర్యవేక్షిస్తారు. ప్రయాణికులకు సమాచారం అందించడం, దిశానిర్దేశం చేయడం, బ్యాగేజ్ స్కానర్ల వద్ద పర్యవేక్షణ వంటి బాధ్యతలను నిర్వర్తిస్తారు. ఈ చొరవ ద్వారా అణగారిన వర్గాలకు ఉపాధి కల్పించడంతో పాటు, ప్రయాణికులకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడమే ముఖ్య ఉద్దేశమని హైదరాబాద్ మెట్రో స్పష్టం చేసింది. ఈ నిర్ణయం సామాజిక సాధికారతకు ఒక బలమైన సంకేతమని, మెట్రో వ్యవస్థపై మహిళల భద్రత, ప్రజల విశ్వాసాన్ని పెంచే దిశగా వేసిన కీలక అడుగు అని పేర్కొంది.




## ఎంఎల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర యువ నాయకుడు మెరుగు రవి గౌడ్

**ప్రజా సమస్యలు, యువత అభివృద్ధి**

**బీసీలకు న్యాయం వంటి అంశాలపై విశ్లేషణాత్మక చర్చ**



**మహబూబాబాద్, 1 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

నెల్లికుదురు రాష్ట్ర యువ నాయకుడు మెరుగు రవి గౌడ్ ప్రజలు, ముఖ్యంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలు మరియు భవిష్యత్తు అవకాశాలపై చర్చించేందుకు ఎంఎల్సీ తీన్మార్ మల్లన్నను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా వ్యవహారాలు, యువత అభివృద్ధి దిశగా చేపట్టాల్సిన చర్యలు, సమాజంలో యువత పాత్రపై సవివరంగా చర్చ జరిగింది. మల్లన్న యువతకు అందిస్తున్న సహకారం, మార్గనిర్దేశం పట్ల రవి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల నుండి పట్టణాల వరకు ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించే క్రమంలో యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఇద్దరూ అభిప్రాయపడ్డారు. సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ం ప్రజలతో మమేకమై, అవినీతికి పూర్తిగా దూరంగా, నిబద్ధతతో పనిచేసే యువతకు ఎల్లప్పుడూ మా పూర్తి మద్దతు ఉంటుంది అని స్పష్టం చేశారు. అదేవిధంగా, బీసీ వర్గాలకు న్యాయం జరిగే విధానాలు, వారికీ రాజకీయ%–%సామాజిక రంగాల్లో అవకాశాలు పెంచే దిశగా చర్యలు ఎలా ఉండాలనే అంశాలు కూడా చర్చలో భాగమయ్యాయి. ఈ భేటీ ద్వారా యువతకు మరింత అవకాశాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చురుకైన కార్యాచరణకు మార్గం సుగమం అవుతుందని మెరుగు రవి గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టులో త్వరిత నిర్ణయాలకు సీజే సూర్య కంటే తీసుకున్న కీలక సంస్కరణలు

**(జై భీమ్ న్యూస్ హైదరాబాద్)**

సుప్రీం కోర్టు పెండింగ్ కేసులు 90,000 దాటేసిన నేపథ్యంలో, తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన సీజే సూర్య కంటే న్యాయ వ్యవస్థలో వేగం తీసుకురావడానికి కొన్ని ముఖ్యమైన రూల్ మార్పులను అమలు చేశారు. ఇవి న్యాయం కోసం ఎదురు చూస్తున్న సాధారణ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించే మార్పులు.

**ముఖ్య విషయాలు వివరంగా..**

1. అత్యవసర కేసులు 2 రోజుల్లోనే లిస్టింగ్: బెయిల్,అన్టిసిపేటరీ బెయిల్, న్యాయబంధన (హబీయాస్ కోర్పుస్), డెత్ పెనాల్టీ, డెమాలిషన్, ఇల్లు ఖాళీ చేయమని ఇచ్చిన ఆర్డర్లు వంటి అత్యవసర కేసులు ఫైల్ అయిన 2 పని దినాలలోపే జడ్జ్ ముందు హియర్ అవ్వాలి.

2. అదే రోజున హియర్ చేసే అవకాశం : అత్యంత అత్యవసర పరిస్థితుల్లో (ఉదా: తక్షణ అరెస్ట్ ముప్పు)ఉదయం 10:30 ఏం కోర్ట్ ప్రారంభానికి అర్ధగంట ముందు రిజిస్ట్రార్‌కి ప్రతినిధులు చెప్పి అదే రోజు హియర్ అవ్వేలా అభ్యర్థించవచ్చు.

3. “ఓరల్ మెన్షనింగ్” రద్దు :ఇదివరకు లాయర్లు కోర్ట్ ముందు వరుసలో నిలబడి కేసు లిస్ట్ చేయమని కోరే పద్ధతి ఉండేది.

ఇకపై అది పూర్తిగా రద్దు ం అంటే సిస్టమ్ ఆటోమేటిక్‌గా పనిచేస్తుంది. ఇది కపిల్ సిబాల్ లాంటి సీనియర్ న్యావాదులకు ఒక రకముగా చెంపదెబ్బ. జడ్జి మాది తీసుకోండి అనగానే తీసుకునే వారుబీ ఇప్పుడు లేదుబీ

4. పాత కేసులకు వాయిదాలు ఉండవు : బుధ, గురువారాల్లో విచారణకు వచ్చే పాత కేసుల్లో ఏ విధమైన అడ్జర్న్‌మెంట్లు అనుమతి లేదు. విచారణ నేరుగా కొనసాగాల్సిందే.

ఎందుకు ఈ మార్పులు?

– న్యాయ వ్యవస్థ నెమ్మదిగా ఉండటం ప్రజలకు నష్టం. : “జస్టిస్ డిలేడ్ ఇస్ జస్టిస్ దేనిడ్ ”అన్న భావనను నిజం అయ్యే పరిస్థితి మారాలి.



వేగవంతమైన,బాద్యతాయుతమైన వ్యవస్థను నిర్మించడమే లక్ష్యం.

ఈ మార్పులు న్యాయం కోసం తలుపు తట్టే సామాన్య ప్రజలకు నిజమైన ఆశ.

ఇవి న్యాయ వ్యవస్థ ను వేగవంతం చేసి, పారదర్శకతను పెంచే దిశలో పెద్ద అడుగు అని నిపుణుల అభిప్రాయం.

# హెచ్ఐవి అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత






### ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ కె. పట్టాభిరామారావు

**హన్మకొండ, డిసెంబర్ 1, 2025(జై భీమ్ న్యూస్)**

ప్రజల్లో హెచ్ఐవి గురించి అవగాహన పెంచడం, అపోహలు తొలగించడం, సమాజాన్ని చైతన్యవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ కె. పట్టాభిరామారావు చెప్పారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ, సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం భద్రకాళి ఆర్చ్ వద్ద నుంచి ఎన్నారై ఆడిటోరియం వరకు వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ విద్యార్థులు నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్యతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎన్నారై ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ 1988లో హెచ్ఐవి గురించి మాట్లాడటమే భయంగా ఉన్న పరిస్థితి నుంచి నేడు ప్రజలు ఒకరితో ఒకరు చికిత్స, జాగ్రత్తలు, అనుభవాలు పంచుకునే స్థితికి రావడం ప్రభుత్వము, వైద్యశాఖ, స్వచ్ఛంద సంస్థల కృషి ఫలితమని అన్నారు. హెచ్ఐవి సోకకుండా ముందు జాగ్రత్తలు పాటించడం, హెచ్ఐవి ఉన్నవారిని త్వరగా గుర్తించి తక్షణ చికిత్స అందించడం ద్వారా ఆయుష్షును పెంచవచ్చని, ప్రివలెన్స్ తగ్గుతున్నప్పటికీ నిర్లక్ష్యం చేయకుండా పోరాటం కొనసాగాలన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ హెచ్ఐవి పాజిటివ్‌తో ఉన్న వ్యక్తులను సమాజం ఆదరించాలన్నారు. రాజ్యాంగం అందించిన సాధికార హక్కుల ప్రకారం ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించాల్సిన అవసరం ఉందన్నారు. డబ్ల్యూహెచ్ఓ ట్రిపుల్ ఎలిమినేషన్ లక్ష్యంతో తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవి, సిఫిలిస్ మరియు హెపటైటిస్–బి సంక్రమణలను అడ్డుకోవడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. హెచ్ఐవి గురించిన అవగాహన ఒక్కరి నుంచి పదిమందికి, ఆ పదిమందినుంచి మరింత మందికి వ్యాప్తి చెందేలా సంకల్పంతో పనిచేయాలని సూచించారు. ఎయిడ్స్ నియంత్రణలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినందుకు హనుమకొండ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి లభించడం గర్వకారణమన్నారు. అలాగే రేవ్ పార్టీలు, డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులు మత్తులో అసురక్షిత శృంగారానికి పాల్పడటం వలన కొత్త హెచ్ఐవి కేసులు నమోదవుతున్నాయని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్మోహన్ రావు వార్షిక నివేదికను సమర్పిస్తూ, హనుమకొండ జిల్లాలో ఇప్పటి వరకు ఏఆర్టీ సెంటర్‌లో 5,390 మంది నమోదయ్యారని, వారిలో 4,579 మందికి ప్రతినెలా ఎయిడ్స్ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 929 మంది హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులకు నెలకు ?2,016 చొప్పున ఆర్ట్ పెన్షన్లు అందుతున్నాయని చెప్పారు. 2024%–%25 సంవత్సరంలో మొత్తం 38,215 పరీక్షలు నిర్వహించగా 69 హెచ్ఐవి పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, 15,772 గర్భిణీ స్త్రీలలో 13 మందికి హెచ్ఐవి నిర్ధారణ జరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ చంద్ర, టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి తదితరులు మాట్లాడారు. హెచ్ఐవి నియంత్రణలో విశేష సేవలందించిన వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. జాతీయ స్థాయిలో అవార్డులు గెలుచుకున్న విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సుధాకర్, పాజిటివ్ నెట్‌వర్క్ నుండి రవీందర్, కరుణాలయం నుండి డాక్టర్ సుమన్, ఎఎన్ఎంలు, ఆశాలు, ఐసీటీసీ కౌన్సిలర్లు, టెక్నీషియన్లు, నర్సింగ్, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు మరియు వివిధ విద్యాసంస్థల విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం వరంగల్‌లో అవగాహన ర్యాలీ-సదస్సు నిర్వహణ






### కలెక్టర్ డాక్టర్ సత్య శారదా యువత చెడు అలవాట్లకు దూరంగా కుటుంబాలు బాధ్యత వహించాలి

**వరంగల్, 1 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, సదస్సు ఘనంగా నిర్వహించబడింది. కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుంచి ఐఎంఏ హాల్ వరకు అవగాహన ర్యాలీని జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు, జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబా, సెకండ్ అడిషనల్ జడ్జి/డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీసాయి కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఐఎంఏ హాల్లో జరిగిన సదస్సుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ముఖ్య అతిథిగా హాజరై దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సదస్సులో మాట్లాడిన కలెక్టర్ సత్య శారదా దేవి, మానసిక ఒత్తిడి కారణంగా యువత మత్తు పదార్థాల వైపు మళ్లి తప్పిదాలకు గురవుతున్నారని, కుటుంబాలు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టి సమాజానికి హాని కలగకుండా బాధ్యత వహించాలని సూచించారు. ఎయిడ్స్‌పై సమయానుసారమైన అవగాహన, పరీక్షలు, చికిత్సలు అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ సురక్షిత లైంగిక సంబంధాల లోపం, కలుషిత సూదులు, నిర్లక్ష్య రక్త మార్పిడి, హెచ్ఐవి ఉన్న తల్లి నుండి బిడ్డకు వ్యాప్తి ప్రధాన కారణాలని వివరించారు. ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చని అన్నారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరి చందర్ రెడ్డి హెచ్ఐవి ఉన్నవారు నిరంతర చికిత్స తీసుకోవాలని సూచించగా, సికెఎం సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి గర్భిణీ స్త్రీలకు ఉచిత హెచ్ఐవి పరీక్షలు అందిస్తున్నామని వివరించారు. సీనియర్ వైద్యాధికారి డాక్టర్ సూర్యప్రకాశ్ ఐసిటిసి, పిపిటిసిటి కేంద్రాల్లో అందిస్తున్న ఉచిత సేవలను వివరించారు. ఎయిడ్స్ నియంత్రణలో విశేష సేవలందించిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఎన్జీవోలు, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్, పల్లె దవాఖాన వైద్యులు, డిప్యూటీ డెమోలు, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, డీపీఎం సుధాకర్, డిఐఎస్ రామకృష్ణతో పాటు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వరల్డ్ ట్రక్కర్స్, వరల్డ్ మైగ్రెంట్స్, ఆర్‌డిఎమ్మెమ్, మారి వరంగల్, మారి%–%2, కరుణమిత్ర పీపుల్స్ సొసైటీ, లింక్ వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల సహాయ రేషన్‌లో లోపాలు

### పునర్విచారణ చేయాలని సిపిఎం పలివెల్పుల గ్రామ కమిటీ డీఆర్ఓకి విన్నపం



**హన్మకొండ, డిసెంబర్ 1(జై భీమ్ న్యూస్)**

పలివెల్పుల గ్రామం – భగత్ సింగ్ నగర్ ప్రాంతంలో అక్టోబర్ 29న కురిసిన భారీ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ప్రభుత్వం ప్రకటించిన సహాయ రేషన్ పంపిణీలో జరిగిన లోపాలపై పునర్విచారణ చేయాలని సిపిఎం పలివెల్పుల గ్రామ కమిటీ డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ (డీఆర్ఓ)కి విన్నప పత్రం సమర్పించింది. భారీ వర్షాలతో ఇళ్లు నీట మునిగిన పరిస్థితి ఆ రోజున వర్షపాతం తీవ్రంగా ఉండడంతో పలివెల్పుల గ్రామం, భగత్ సింగ్ నగర్‌లో అనేక ఇళ్లలోకి వరద నీరు చేరింది. కొంతమంది కుటుంబాలు ఆస్తి నష్టాన్ని కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. దీనితో ప్రభుత్వం అత్యవసర సహాయ చర్యగా రేషన్ పంపిణీ చేపట్టినప్పటికీ, విచారణ సరైన రీతిలో జరగకపోవడం వల్ల అర్హులైన పలు కుటుంబాలు సహాయం పొందలేదని కమిటీ పేర్కొంది. సహాయం అందని అర్హ కుటుంబాల కోసం పునర్విచారణ డిమాండ్. సిపిఎం కమిటీ నాయకులు పేర్కొన్నదేమిటంటే, గ్రామంలోని భగత్ సింగ్ నగర్ ప్రాంతంలో పూర్తి స్థాయి ధృవీకరణ జరగకపోవడం వల్ల నిజంగా నష్టపోయిన కుటుంబాలకు సహాయం అందకుండా పోయింది. దీనిపై డీఆర్ఓ మరోసారి సమగ్రంగా పునర్విచారణ చేయించి, అర్హులైన ప్రతి కుటుంబానికి సహాయ రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శక విచారణ నిర్వహించాలని కూడా విన్నవించారు. కమిటీ తరఫున విన్నప పత్రం సమర్పించిన నేతలు ఈ సందర్భంలో జిల్లా కమిటీ సభ్యులు జి. రాములు, వేలు రజిత, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్ డీఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించి విన్నప పత్రం అందజేశారు. అవసర సమయంలో అందాల్సిన ప్రభుత్వం సహాయం ఎటువంటి అర్హుడూ కోల్పోకూడదు అని నాయకులు పేర్కొన్నారు.

# 66వ డివిజన్‌లో నిలిచిన అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

### కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్

**హసన్‌పర్తి, 1 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యుఎంసి) ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సాధారణ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ డివిజన్ అభివృద్ధి పనుల నిలిచిపోయిన అంశాన్ని బలంగా ప్రస్తావించారు. 2025 మే నెలలో 66వ డివిజన్‌కు ?80 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేసి, వర్క్ అగ్రిమెంట్ పూర్తి చేసినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క పనీ ప్రారంభం కాకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “నిధులు వచ్చి నెలలు అవుతున్నాయి. ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే పనులు ఎందుకు నిలిచిపోయాయి?” అని ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. డివిజన్‌లో నీటి నిల్వాలు, డ్రైనేజీ మూసుకుపోవడం, రోడ్ల దుస్థితి, కాలుష్య సమస్యలు, స్ట్రీట్‌లైట్ల లోపాలు వంటి సమస్యలపై పలుమార్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు చేసినప్పటికీ కొంతమంది అధికారులు స్పందించకపోవడాన్ని ఆయన ఆక్షేపించారు. ప్రజలు నెలల తరబడి ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమావేశం ముందు వివరించిన శివకుమార్, ఇప్పటికే మంజూరైన నిధులు కాలవృథా కాకుండా వెంటనే పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందని కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి రోజు ప్రజలు సమస్యలు చెబుతున్నారు. మంజూరైన నిధులు తేదీలు గడుస్తూ వాడుకోలేని పరిస్థితి రాకూడదు. వెంటనే పనులు ప్రారంభించాలి అని ఆయన స్పష్టం చేశారు. డివిజన్ అభివృద్ధి అందరి బాధ్యత అని, ప్రజల అంచనాలకు అనుగుణంగా పనులు వేగంగా జరగాలని పిలుపునిచ్చారు. తన విజ్ఞప్తిపై అధికారులు స్పందించి నిలిచిపోయిన పనులను అత్యవసరంగా ప్రారంభిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేంద్ర భద్రతా బలగాల్లో భారీ సంఖ్యలో ఉద్యోగాలకు నోటిఫికేషన్

**ఢిల్లీ, డిసెంబర్ 1 (జై భీమ్ న్యూస్) :**

నిరుద్యోగ యువతకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ శుభవార్త అందించింది. కేంద్ర సాయుధ పోలీసు దళాలు, స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్, అస్సాం రైఫిల్స్‌లో రైఫిల్‌మెన్ (జీడీ) విభాగాల్లో ఖాళీగా ఉన్న 25,487 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి భారీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి ఇది ఒక గొప్ప అవకాశం. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు పే లెవల్–3 ప్రకారం రూ.21,700 నుంచి రూ.69,100 వరకు వేతనం లభిస్తుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్, అస్సాం రైఫిల్స్, స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ వంటి విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. 18 నుంచి 23 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజర్వేషన్ల ఆధారంగా వయోపరిమితిలో సడలింపులు ఉంటాయి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, వైద్య పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈసారి హిందీ, ఇంగ్లీష్‌తో పాటు తెలుగుతో కలిపి మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించడం తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు కలిసివచ్చే అంశం. ఆన్‌లైన్ దరఖాస్తులు డిసెంబర్ 1న ప్రారంభమై, డిసెంబర్ 31తో ముగుస్తాయి. ఫీజు చెల్లింపునకు చివరి తేదీ , 2026 జనవరి 1. దరఖాస్తుల్లో సవరణలకు జనవరి 8 నుంచి 10 వరకు అవకాశం కల్పించారు. పరీక్షలను 2026 ఫిబ్రవరి–ఏప్రిల్ మధ్య నిర్వహించనున్నారు. ఆసక్తిగల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ssc.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. జనరల్, ఓబీసీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.100 కాగా, ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులకు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు.

జై భీమ్
Jai Bheem
POWER OF PEOPLE

# డ్రంక్ డ్రైవింగ్‌లో 29 మంది పట్టుబాటు - ఇద్దరికి జైలు

**వరంగల్, డిసెంబర్ 1(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 29 మంది వ్యక్తులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరిగాయి. అదుపులోకి తీసుకున్న వారిని మేజిస్ట్రేట్ కే. లక్ష్మీనారాయణ ఎదుట హాజరుపర్చగా జక్కుల స్వామి (ఆశాలపల్లి), పల్లకొండ రవి (ఇందిరానగర్, గీసుగొండ)లకు రెండు రోజుల జైలు శిక్ష విధించారు. వారిని హుజురాబాద్ సబ్ జైలు కు తరలించారు. మిగతా 27 మందికి కోర్టు మొత్తం ?23,500 జరిమానా విధించింది. ఇక డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపిన మూడు మందికి ?2,500 చొప్పున జరిమానా విధించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. సుజాత మాట్లాడుతూ మద్యపానం చేసి వాహనం నడపడం ప్రాణాంతకమని, ఇటువంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# పూర్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలకు శిక్షణా కార్యక్రమం

**కృత్యాధార బోధన విధానంపై పూర్తి అవగాహన అవసరం - యు. సుజన్ తేజ**



**వరంగల్, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో ఎంపికైన 34 పూర్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమం నేడు జిహెచ్ఎస్ రంగశాయిపేటలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మరియు కోర్స్ డైరెక్టర్ యు. సుజన్ తేజ ప్రారంభించి మార్గదర్శక సూచనలు అందించారు. శిక్షణా శిబిరంలో మాట్లాడుతూ, పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కృత్యాధార బోధన విధానంను పూర్తిగా అర్థం చేసుకొని, చిన్నారుల్లో ఆసక్తి పెంచే విధంగా ఆటలు, పాటలు, కార్యకలాపాల ద్వారా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలోని పూర్వ ప్రాథమిక పాఠశాలలకు ఇన్స్ట్రక్టర్లు, ఆయాల నియామకం పూర్తయిందని, వీరితో సమన్వయం జరిపి పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంపుపై దృష్టి పెట్టాలని తెలిపారు. త్వరలోనే ఈసీసీఈ కేంద్రాలకు టీచింగ్%-%లర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) బాక్స్‌లు, అలాగే కొన్ని ఆట వస్తువులు కూడా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. చిన్నారుల కోసం రెండు రకాల వర్క్‌బుక్స్, ఉపాధ్యాయుల కోసం హ్యాండ్‌బుక్స్ కూడా పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్న పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, అనుభవజ్ఞులైన హెచ్‌ఎంలు వారికి సరైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఇది ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్లైన ఏ.వి.ఆర్. చార్యులు, టి. శ్రీధర్ గౌడ్, బి. రాయపరెడ్డి, సిహెచ్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ అశోక్‌నగర్ దంపతుల వివాద పరిష్కారం

**మహిళా పోలీస్ స్టేషన్‌లో సమన్వయంతో కలయిక**



**బి/జి మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ చొరవ**

**పెద్దపల్లి, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

సుల్తానాబాద్ మండలం అశోక్‌నగర్‌కు చెందిన బోగిరి రమేష్%-%మనీషా దంపతుల వ్యక్తిగత సమస్యను సవ్యంగా పరిష్కరించారు. ముగ్గురు ఆడపిల్లలకు తల్లిదండ్రులైన వీరి కుటుంబ కలహాలు కొనసాగుతుండడంతో బి/జి మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ పెద్దపల్లిం జిల్లా చైర్మన్ ముందుకు వచ్చి ఘటనపై దృష్టి సారించారు. చైర్మన్ ఆధ్వర్యంలో దంపతులను పెద్దపల్లి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి పోలీసు అధికారులతో కలిసి మాట్లాడించి సమస్యను పూర్తిగా విచారణ చేశారు. ఇరువురి వాదనలు వినిపించుకుని పరస్పర అవగాహనకు తీసుకువచ్చేలా సలహా%-%సమన్వయం చేశారు. అంతిమంగా, ఇద్దరూ పరస్పర సహకారంతో కలిసి కుటుంబాన్ని నిలబెట్టుకోవాలని అంగీకరించడంతో, పోలీస్%-%సంస్థ ప్రతినిధుల సమక్షంలో దంపతులు కలసి ఇంటికి పంపించబడ్డారు. స్థానికులు చేపట్టిన ఈ చర్యను గ్రామస్థులు, సంస్థ సభ్యులు అభినందించారు.

# ధర్మసాగర్‌లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశించిన కలెక్టర్ స్నేహ శబరీష్





**నామినేషన్ కేంద్రం ఏర్పాట్లను కూడా సమీక్షించారు**

**హన్మకొండ, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

ధర్మసాగర్ మండలంలో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెండు కీలక విభాగాల్లో విస్తృత పరిశీలనలు నిర్వహించారు. ఒకవైపు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశించగా, మరోవైపు గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా ధర్మసాగర్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ స్నేహ శబరీష్ అక్కడి నిర్వాహకులు, సంబంధిత అధికారులతో కొనుగోలు ప్రక్రియపై సమగ్ర సమాచారం సేకరించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, ఎన్ని ట్రక్కులు మిల్లులకు తరలించారో, గత సీజన్‌తో పోల్చితే ప్రస్తుత సీజన్‌లో కొనుగోలు స్థాయి ఎలా ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపీఎంఎస్‌లో రైతుల వివరాలు ఎంట్రీ చేసిన స్థితి, చెల్లింపుల పురోగతి వంటి అంశాలను కూడా సమీక్షించారు. ట్రక్ సీట్లను పరిశీలించిన అనంతరం, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం ఏ మాత్రం నిల్వ కాకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. ఓపీఎంఎస్‌లో నమోదులు వెంటనే పూర్తి చేయాలని, రైతుల ఖాతాల్లో చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. హెల్ప్ డెస్క్, నామినేషన్ కౌంటర్లు, ఎలక్షన్ నోటీసులు, రిజర్వేషన్ల జాబితా, ఎలక్టోరల్ రోల్ ప్రదర్శనలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించిన సర్పంచ్, వార్డు నామినేషన్ల వివరాలను రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నుండి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఎలక్షన్ నోటీసులు, రిజర్వేషన్లు, ఎలక్టోరల్ జాబితాలు సకాలంలో అతికించబడ్డాయా అని ఎంపీడీవో అనిల్ కుమార్‌ను ప్రశ్నించారు. సర్పంచ్, వార్డు నామినేషన్లను విడివిడిగా ఫైళ్లలో సక్రమంగా పొందుపర్చాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన సమాచారం స్పష్టంగా అందించాలని ఆదేశించారు. ఈ రెండు కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, తహసీల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్, ఎంపీడీవో అనిల్ కుమార్, డిపిఎం రాజేంద్ర ప్రసాద్, ఏపీఎం దేవానంద్, సీసీ శ్రీనివాస్, రిటర్నింగ్ అధికారులు, కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# నాగారం-సీతంపేట నామినేషన్ కేంద్రాల్లో భద్రతా






**ఏర్పాట్లపై సెంట్రల్ జోన్ డీసీపీ సమగ్ర పరిశీలన**

**బందోబస్తు, ప్రవేశ నియంత్రణ, మహిళా-వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు**

**ఎస్‌హెచ్‌ఓ హసన్పర్తి ఆధ్వర్యంలో సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు**

**హసన్ పర్తి, 1డిసెంబర్ 2025(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా సజావుగా, అత్యుత్తమ భద్రతా ప్రమాణాలతో సాగేందుకు సెంట్రల్ జోన్ డీసీపీ మేడం సోమవారం నాగారం, సీతంపేట నామినేషన్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు ఎస్‌హెచ్‌ఓ హసన్పర్తి, స్థానిక పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు కలిసి భద్రతా వ్యవస్థను సమగ్రంగా సమీక్షించారు. డీసీపీ కేంద్రాల వద్ద ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను పరిశీలిస్తూ, అధిక జనసంచారం ఉన్న సమయంలో ప్రజలపై ఒత్తిడి రాకుండా ప్రవేశ నియంత్రణ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. నామినేషన్‌కు వచ్చే అభ్యర్థులు, వారి ప్రతినిధులు, అలాగే నామినేషన్ పరిశీలనలో పాల్గొనే సిబ్బంది మధ్య అనవసర రద్దీ లేకుండా ప్రత్యేక లైన్లు, నిర్దిష్ట వేచి నిలిచే ప్రదేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏవైనా అనూహ్య పరిస్థితులు ఏర్పడితే వెంటనే స్పందించేలా ప్రత్యుత్తర బృందాలను (రెస్పాన్స్ టీమ్స్) సిద్ధంగా ఉంచాలని ఆమె ప్రత్యేకంగా పేర్కొన్నారు. భద్రతా వ్యవస్థలో కీలక సూచనలు – డీసీపీ కేంద్రాల ప్రధాన ద్వారాలు, అనుబంధ మార్గాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థను విడమరిచేలా పరిశీలించారు. భౌతిక దూరం పాటించేలా రక్షిత బారికేడ్లు, తీగలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, నామినేషన్ ప్రక్రియలో పత్రాల పరిశీలన, అభ్యర్థుల ప్రవేశ నియంత్రణ కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి కేంద్రానికి బీట్ కానిస్టేబుళ్లను స్పష్టమైన బాధ్యతలతో కేటాయించాలని తెలిపారు. అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని ఆదేశం – అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్షణ స్పందన కోసం అంబులెన్స్‌లు, ఆరోగ్య సిబ్బంది, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో కమ్యూనికేషన్ ఏర్పాట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని డీసీపీ ఆదేశించారు. జనసంచారం ఎక్కువగా ఉండే సమయాల్లో వాహన రద్దీ లేకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. డీసీపీ మహిళా అభ్యర్థులు, వృద్ధులు, శారీరక ఇబ్బందులు ఉన్నవారికి ప్రత్యేక వేచి ఉండే ప్రదేశాలు, నీటి సౌకర్యం, షెడ్, టాయిలెట్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళా అభ్యర్థుల భద్రత దృష్ట్యా మహిళా కానిస్టేబుళ్లను ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. ప్రజలకు ముందస్తు అవగాహన సూచనలు – కేంద్రాల పనితీరు, సమయాలు, అవసరమైన పత్రాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించేందుకు స్పష్టమైన సూచనా బోర్డులు, మార్గసూచి బోర్డులను ఏర్పాటు చేయాలని డీసీపీ తెలిపారు. నామినేషన్‌కు సంబంధించిన మార్గదర్శకాలు ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. సందర్శన అనంతరం డీసీపీ ఎస్‌హెచ్‌ఓ హసన్ పర్తి, కేంద్రాలకు కేటాయించిన అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి జిల్లా ఎన్నికల అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఏవైనా లోపాలు గమనించిన కేంద్రాల్లో వెంటనే సరిచేసే చర్యలు చేపట్టాలని బాధ్యతాయుతంగా సూచించారు. నాగారం, సీతంపేట కేంద్రాల వద్ద డీసీపీ పర్యటనను స్థానిక ప్రజలు, అభ్యర్థులు సానుకూలంగా స్వాగతించారు. పోలీసు భద్రతా చర్యలు మరింత బలోపేతం కావడం ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు, ఎంపిఓ కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

**20 రోజుల నుంచి 15 రోజులకు పార్లమెంటు సమావేశాల కుదింపు**

**సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం కనిపించడం లేదన్న శివసేన ఎంపీ ప్రియాంక**

**పార్లమెంటులో చర్చను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందన్న కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్ పుత్**

**ఢిల్లీ, డిసెంబర్ 1 (జై భీమ్ న్యూస్) :**


పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20 రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందని అన్నారు. కేవలం 15 రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు ప్రజల కోసం నిర్వహిస్తారని, ప్రతిపక్షాలు ప్రజల తరఫున గళం విప్పడానికి అవకాశం ఉండాలని అన్నారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి, ప్రశ్నించడానికి ప్రతిపక్షానికి లోక్ సభ స్పీకర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఎన్డీయే ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలను నిలువరించడం ద్వారా సభను అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని కోరారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శీతాకాల సమావేశాలను కుదించడం చూస్తుంటే ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకున్నట్లుగా కనిపిస్తోందని కాంగ్రెస్ ఎంపీ శుఖ్‌దేవ్ భగత్ అన్నారు. జవాబుదారీతనం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.

# ఐనవోలు మండలంలో అసలు హీరోలెవరు

**వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రాముఖ్యమైన మండలం**
**17 గ్రామాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సర్పంచ్ల అభ్యర్థులేవరు**
**రాజకీయ వర్గాల్లో చర్చనియాంశంగా మారిన ఐనవోలు మండలం**
**ప్రభుత్వ సానుకూలం,ప్రభుత్వ వ్యతిరేకం తేల్చబడే సమయం ఆసన్నమైంది**
**ప్రభుత్వ అభివృద్ధికి ఓటేస్తారా,ప్రభుత్వ వ్యతిరేకతను బలపరుస్తారా!**
**17 గ్రామాల్లో గెలుపోటములు సమావుజ్జీవులుగా పోరాడుతున్నాయి**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట నియోజకవర్గమైన ఐనవోలు మండలంలో రాజకీయ ఎత్తుపల్లాలు అమాంతంగా పెరిగిపోయాయి 17 గ్రామాల్లో సర్పంచ్ పదవుల కోసం పోటీలో నిలబడుతున్న అభ్యర్థులలో అసలు హీరోలు ఎవరంటూ ప్రజలు ఆరాతీస్తున్నారు. గెలుపోటములను అంచనా వేయగల సమర్థవంతమైన ఓటర్లు ఐనవోలు మండలంలో ఎక్కువగా ఉన్నారని ప్రజల విశ్వాసం బలపడుతున్నట్లుగా ఉంది. రాజకీయ నాయకులు ప్రతి గ్రామంలో నిజాయితీభక్తిని పక్కనపెట్టి రాజకీయ భక్తిని ప్రజలపై రుద్దుతూ రాజకీయ స్వార్థం కోసం అధికార పదవి కోసం నిజాయితీభక్తిని సైతం ఫణంగా పెట్టుకుంటున్నారు. ఎన్ని పైసలు పంచైనా అన్ని గ్రామాలను గెలుచుకొని అధికార బలం నిరూపించుకోవాలని తహతాలాడుతున్న సర్పంచులు ప్రజలకు లబ్ధి ... ప్రజలను మోసగించడానికా.... ఎటూ అంతు చిక్కడం లేదు. రైతులు, ఇందిరమ్మ ఇండ్ల , మహిళలు అభివృద్ధి ఫలాలు అందక నిరుత్సాహంలో ఉంటున్నట్లు ఐనవోలు మండల రాజకీయ అభివృద్ధి బేరీజు వేసే పరిస్థితికి అధికార యంత్రం తలపెడుతున్న పనులు తెలియజేస్తున్నాయి. మండలం మొత్తంలో అసలు కార్యకర్తలను పక్కనపెట్టి కొసరు నాయకులను పెంచి పోషిస్తున్నారని ద్వితీయ శ్రేణి నాయకులు గుర్రుగా ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. అధికార పార్టీకి,అపోజిషన్ పార్టీ బలమైన నాయకత్వం లేకపోయినందున అధికార బలం బలపరచబడే ఆస్కారాలు ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీని ఐనవోలు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగకపోవడంతో ప్రజలంతా సర్పంచ్ ఎన్నికలను అదునుగా ఆయూపట్టుగా తీసుకొని ప్రభుత్వానికి వ్యతిరేక ఓటువేయాలని భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దానితోపాటు అధికార పార్టీకి చెందిన నాయకులు సర్పంచ్ టికెట్లను ఆశిస్తూ ముగ్గురేసి, నలుగురేసి,ఐదేసి అభ్యర్థులు ప్రతి గ్రామాన పోటీలో నిలుస్తుందన వ్యతిరేకత విచ్చిన్నాలు బలపరుస్తున్నట్లుగా కనిపిస్తున్నాయి.అన్ని పార్టీలు పైస మీదనే ఆధారపడి పదవులు సంపాదించుకునే విధంగా పోటీలో నిలుస్తున్నారే తప్ప ఆయాపార్టీల తరుపున టికెట్లు పొందుకోవాలని పెద్దగా ఆసక్తి చూపిస్తున్నట్లుగా కనిపించడం లేదు. గ్రామ గ్రామాన ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల పట్ల మొక్కవోని ఆత్మవిశ్వాసంతో పనులు చేస్తున్న నాయకులను పార్టీలకు అతీతంగా గెలిపించుకోవడానికి ఐనవోలు ప్రజలు ఆదర్శంగా నిలవబోతున్నట్లు వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలందరూ భావిస్తున్నారు. ఏది ఏమైనా రాజకీయాన్ని రాజకీయ కోణంలో చూడాల్సిన సందర్భాలు వస్తాయో రావో తెలియదు గానీ ప్రజలను బోల్తా కొట్టించి పైసలు పంచి గెలవాలనుకోవాలనే స్వార్థం మాత్రం దినదినానికి ముదిరిపోతుంది. ఐనవోలు ప్రజలారా అదర్శంగా నిలుస్తారా అమ్ముడుపోతారా తేల్చుకోమంటూ అభివృద్ధి అనే పదం ఐనవోలు ప్రజలను హెచ్చరిస్తుంది.




# వరంగల్ మహానగర అభివృద్ధిపై సమగ్ర చర్యలు తప్పనిసరి




**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
**బల్దియా సర్వసభ్య సమావేశంలో ట్రేడ్ లైసెన్స్ వసూళు ,, చెరువుల రక్షణ, ట్రాఫిక్ సమస్యలు, మేడారం జాతరకు ఏర్పాట్లు తదితర అంశాలపై స్పష్టమైన ఆదేశాలు**

**వరంగల్, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నగరాభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మున్సిపల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో ఇటీవల మరణించిన అందే శ్రీతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్ల స్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, నగరానికి అవసరమైన ఆదాయం సమకూరేందుకు ట్రేడ్ లైసెన్స్ చెల్లించని వారిని గుర్తించి వసూళ్లు చేపట్టాలని, కార్పొరేటర్లు ఈ చర్యలో పూర్తిగా సహకరించాలని సూచించారు. నగర ఆర్థిక స్థితి బలోపేతానికి ఇది కీలకమని స్పష్టం చేశారు. వరంగల్ మహానగరాన్ని వరద ముప్పు నుంచి రక్షించేందుకు గోపాలపురం చెరువుకు సైడ్ వాల్స్ నిర్మాణాన్ని అత్యవసరంగా ప్రారంభించాలని ఆయన సూచించారు. తుఫాను ప్రభావం కారణంగా 55, 56 మరియు సమీప డివిజన్లు భారీ నష్టం చవిచూశాయని, అటువంటి ప్రాంతాల పునర్నిర్మాణ పనులను వెంటనే వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని విలీన గ్రామాల అభివృద్ధికి మున్సిపల్ నిధుల్లో 1/3 ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, స్టాంప్ డ్యూటీ ద్వారా మా డివిజన్ నుంచే గణనీయ ఆదాయం వస్తుందని గుర్తుచేశారు. మేడారం మహా జాతరకు వెళ్లే భక్తులు ఔటర్ రింగ్ రోడ్డుల ద్వారా నేరుగా ప్రయాణించే అవకాశం ఉండడంతో, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, రహదారులపై లైటింగ్ సమస్యలు లేకుండా చూసుకోవాలని, అలాగే నగర ప్రాముఖ్యతను తెలియజేసే హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. క్రీడా ప్రోత్సాహానికి జేఎన్ఎస్ స్టేడియంలో మెరుగైన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటిపరిసరాల్లో నీరు నిల్వ కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఓపెన్ ప్లాట్లలో చెత్త పేరుకుపోకుండా పర్యవేక్షణ చేయాలని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. వడ్డేపల్లి చర్చి సమీపంలో ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక రహదారిని నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, పలు శాఖల అధికారులు పాల్గొని, నగరాభివృద్ధి కోసం సమన్వయంతో పని చేస్తామని హామీ ఇచ్చారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో సమీక్ష

**ఎన్నికలు పారదర్శకంగా జరగాలని కలెక్టర్ సత్య శారద ఆదేశాలు**
**ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలి**

**హన్మకొండ, 1నవంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో నియమితులైన నోడల్ అధికారుల పనితీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా సాగేందుకు ప్రతి నోడల్ అధికారి తమకు కేటాయించిన ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, ఎస్-ఎస్టీ, ఎంసీఎంసీ తదితర బాధ్యతలను అత్యంత అంకితభావంతో నిర్వహిస్తూ, నిరంతరం నివేదికలు పంపాలని సూచించారు. మొదటి విడత నామినేషన్లు పూర్తయ్యి స్క్రూటినీ జరుగుతున్నట్టు, రెండో విడత నామినేషన్లు కూడా ప్రారంభమయ్యాయని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ఏ లోటుపాట్లు లేకుండా, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక నోడల్ పాయింట్లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది ఎలెక్షన్ కమిషన్‌కు పంపవలసిన రోజువారీ నివేదికలు సమయానికి సమర్పించాలి అని ఆదేశించారు. జిల్లాలో మూడు విడతల్లో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ, వార్డ్ సభ్యుల రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 17 వరకు కొనసాగుతుందని, అప్పటి వరకు అధికారులు పూర్తిస్థాయి అప్రమత్తతతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పనతో పాటు వివిధ శాఖల ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# జాతర అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**
**తాడ్వాయి మండలంలో క్షేత్రస్థాయి పరిశీలన : పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష**




**ములుగు జిల్లా, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోపు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీవో వెంకటేష్ తో కలిసి తాడ్వాయి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ జాతర ప్రాంతంలో వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ స్థలాలు, రహదారుల అభివృద్ధి, గద్దెల ప్రాంగణం, రెడ్డిగూడెం అంతర్గత రహదారి పనులును వరుసగా పరిశీలిస్తూ, వాటి పురోగతిపై ఆర్డీవో వెంకటేష్ నుండి వివరాలు తెలుసుకున్నారు. పనులను నిర్ణీత సమయానికి పూర్తి చేయడంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, ఇతర విభాగాధికారులు పాల్గొన్నారు.

# కౌలురైతు మరణంపై విమర్శలు

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న నాయకులు**
**కౌలు రైతులకు భరోసా అమలు చేయకపోవడమే కారణమని ఆరోపణ**

**ఖమ్మం, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాకు చెందిన కౌలురైతు వీరన్న బలవన్మరణంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చ మొదలైంది. ఈ ఘటనకు సంబంధించి పలు నాయకులు ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నాయకుల ఆరోపణల ప్రకారం, ప్రభుత్వం ఎన్నికల ముందు కౌలు రైతులకు ఏటా రూ. 15,000 'రైతు భరోసా' ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్లే రైతు విపరీత ఆర్థిక ఒత్తిడికి లోనై దురదృష్టకర నిర్ణయం తీసుకున్నట్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవలి తుఫాను వల్ల రైతులు ఎదుర్కొన్న నష్టాలకు పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శకులు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సరైన స్పందన చూపడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరన్న ఆత్మహత్యకు ముందు రికార్డు చేసిన సెల్ఫీ వీడియోను పలు నాయకులు ప్రస్తావిస్తూ, ప్రభుత్వం రైతుల సమస్యలను గుర్తించి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబాన్ని ఆదుకునేందుకు కనీసం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించాలని, కుటుంబాన్ని నిరాశ్రయ పరిస్థితి నుండి బయటపడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కోతులనడుమ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ నామినేషన్ దాఖలు

**ఎల్కతుర్తి, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ (న్యాయవాది) తన నామినేషన్ పత్రాలను గోపాలపూర్ గ్రామ రిటర్నింగ్ అధికారికి సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తల సమక్షంలో సమర్పించారు. రమేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలనే నిర్ణయానికి గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఏకమై ఉన్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. నామినేషన్ తరువాత మాట్లాడిన రమేష్, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, అందరికీ అందుబాటులో ఉండి కోతులనడుమను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామస్తుల సంక్షేమం కోసం బలమైన పునాదులు వేయడం తన ధ్యేయమని కూడా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల జగన్, పల్ల బోయిన రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్, శ్రీపతి, మొగిలి, రాజేష్, విజయ్, మాట్ల రాజయ్య, రాజ్‌కుమార్ తదితరులతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీసుల ముందడుగు: మహిళా భద్రతకు ‘టీ-సేఫ్’ విప్లవాత్మక వ్యవస్థ : డీజీపీ బి. శివధర్ రెడ్డి



**హైద్రాబాద్, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

మహిళల భద్రతలో తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచింది. మహిళలు, ముఖ్యంగా శ్రామిక వర్గానికి చెందిన మహిళలు, తమ ప్రతిరోజు ప్రయాణాల్లో ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు రక్షణను అందించేందుకు రూపుదిద్దుకున్న ‘టీ-సేఫ్’ (టి - సేఫ్) వ్యవస్థ దేశంలోనే అత్యంత విప్లవాత్మకమైన సాంకేతిక ముందడుగు అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీ బి. శివధర్ రెడ్డి తెలిపారు. చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో నిర్వహించిన డీజీపీల సదస్సులో “మహిళల కోసం సురక్షిత ప్రయాణం %-% టీ-సేఫ్” శీర్షికతో ప్రజెంటేషన్ ఇస్తూ, ఈ విధానం కలిగిన విశిష్టతను దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ ఉన్నతాధికారులకు వివరించారు. డీజీపీ పేర్కొన్న వివరాల ప్రకారం, నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే%-%2022లో దేశంలో అత్యధిక శ్రామిక మహిళలు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిన నేపథ్యంలో, వారి భద్రతను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని 2024లో టీ-సేఫ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు ఉన్న వ్యవస్థలు కేవలం అత్యవసర పరిస్థితుల్లోనే స్పందించేవిబీ కానీ టీ-సేఫ్ ప్రయాణం ప్రారంభమైన వెంటనే పర్యవేక్షణను ప్రారంభించడం ద్వారా భద్రతలో ‘ప్రతిస్పందన’ నుంచి ‘ముందస్తు నివారణ’ వైపు ముఖ్యమైన మార్పును తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. టీ-సేఫ్ యొక్క ప్రధాన ప్రత్యేకతలలో ఒకటి ం స్మార్ట్‌ఫోన్ లేకపోయినా పనిచేయగలగడం. ప్రయాణంలో ఆటోమేటిక్ రైడ్ ట్రాకింగ్ ద్వారా ప్రయాణ మార్గం, సమయం, భద్రతకు సంబంధించిన అంశాలను పరిశీలిస్తూ, మార్గమార్పులు, ఈటిఏ ఆలస్యం, వెరిఫికేషన్ కాల్‌లకు స్పందించకపోవడం, తప్పు పాస్‌కోడ్ నొక్కడం వంటి 42 రకాల అనుమానాస్పద మార్పులను స్వయంచాలకంగా గుర్తించే సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉంది. అలాంటి డివియేషన్లు గుర్తించగానే సమీపంలోని పోలీస్ పెట్రోల్ వాహనాలు వెంటనే సంఘటన స్థలానికి చేరుకునేలా స్పందన వ్యవస్థ రూపొందించబడింది. ఈ సేవకు మహిళల నుండి 5లో 4.7 రేటింగ్ రావడం టీ-సేఫ్‌పై ఉన్న విశ్వాసాన్ని సూచిస్తుంది. ఇప్పటి వరకు 350కుపైగా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఉబర్, ఓలా, రాపిడో, మేరు, అభి బస్ వంటి అన్ని క్యాబ్ అగ్రిగేటర్‌లతో టీ-సేఫ్‌ను సమగ్రపరచడం, కృత్రిమ మేధసహాయంతో ప్రమాదకర ప్రాంతాల మ్యాపింగ్, మహిళకు ప్రమాదం ఉన్నట్లు సంకేతాలు ఇస్తే గుర్తించే వాయిస్ రికగ్నిషన్ సిస్టమ్ అమలు చేయడం, డ్రోన్‌లు మరియు సీసీటీవీ ఫుటేజీలను నిరంతరం విశ్లేషించే విధానాన్ని బలోపేతం చేయడం ఉన్నట్లు డీజీపీ తెలిపారు. 2047 విజన్‌లో భాగంగా పోలీస్ శాఖలో మహిళల నిష్పత్తిని 50 శాతం వరకు పెంచటం, మహిళల కోసం అనుకూల శ్రామిక వాతావరణం సృష్టించడం, ఎస్.సి.ఈ.ఆర్.టితో కలిసి క్లాస్ 1 నుండి 10 వరకు లింగ-తటస్థ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం వంటి చర్యలను కూడా ఆయన వివరించారు. రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏడు జిల్లాల్లో అమలు చేస్తున్న సేఫ్ విలేజ్ ప్రోగ్రామ్, ఉద్యోగస్థల లైంగిక వేధింపుల నివారణకు మార్గదర్శకంగా ఉన్న ‘సాహస్’ కార్యక్రమం, గ్రామీణ మహిళల కోసం డిజిటల్ అక్షరాస్యత పెంపు, షీ టీమ్‌ల ద్వారా అవగాహన కార్యక్రమాలు ం ఇవన్నీ మహిళా భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా భద్రతపై చూపుతున్న ఈ సంకల్పం, టీ-సేఫ్ ద్వారా సాంకేతికత వినియోగంలో తీసుకున్న ముందడుగు దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించిందని డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇటువంటి యాప్‌లను దేశవ్యాప్తంగా అమలు చేస్తే మంచిదని అభిప్రాయపడ్డారని ఆయన పేర్కొన్నారు.

# లండన్‌లో లలిత్ మోదీ బర్త్‌డే పార్టీ

**సందడి చేసిన విజయ్ మాల్యా**
**లండన్‌లో ఘనంగా లలిత్ మోదీ 63వ పుట్టినరోజు వేడుకలు**
**మేఫెయిర్‌లోని ఖరీదైన క్లబ్‌లో అట్టహాసంగా జరిగిన పార్టీ**
**పార్టీకి హాజరైన లలిత్ మోదీ స్నేహితుడు విజయ్ మాల్యా**

**లండన్, డిసెంబర్ 1 (జై భీమ్ న్యూస్) :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ లండన్‌లో తన 63వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. గత వారాంతంలో జరిగిన ఈ పార్టీకి ఆయన సన్నిహితులతో పాటు, పరారీలో ఉన్న మరో భారత వ్యాపారవేత్త విజయ్ మాల్యా కూడా హాజరయ్యారు. ఈ వేడుకకు సంబంధించిన వీడియోలను లలిత్ మోదీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. లండన్‌లోని మేఫెయిర్‌లో ఉన్న ఖరీదైన మ్యాడాక్స్ క్లబ్‌లో ఈ పార్టీ జరిగింది. ఈ క్లబ్‌లో ఒక టేబుల్ కోసం కనీసం వెయ్యి పౌండ్లు (సుమారు రూ. 1.18 లక్షలు) ఖర్చు చేయాల్సి ఉంటుందని సమాచారం. పార్టీలో స్నేహితుల మధ్య కేక్ కట్ చేయడం, డ్యాన్స్ చేయడం వంటి దృశ్యాలు వీడియోల్లో ఉన్నాయి. తన భాగస్వామి రీమా బౌరీకి ధన్యవాదాలు తెలుపుతూ, “ఈ పుట్టినరోజు కుటుంబం, స్నేహితులతో ఎంతో అందంగా గడిచింది. నా జీవిత భాగస్వామి రీమా, నువ్వు అద్భుతమైన పార్టీ ఇచ్చావు” అని లలిత్ మోదీ పోస్ట్ చేశారు. భారత్‌లో తీవ్రమైన ఆర్థిక నేరారోపణలు ఎదుర్కొంటున్న లలిత్ మోదీ, విజయ్ మాల్యా చాలా కాలంగా యూకేలోనే నివసిస్తున్నారు. గత జులైలో కూడా వీరిద్దరూ లండన్‌లో జరిగిన ఓ ప్రైవేట్ పార్టీలో కలిసి పాటలు పాడుతూ కనిపించారు. మనీ లాండరింగ్, ఫెమా ఉల్లంఘనల కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న లలిత్ మోదీ 2010లో భారత్ విడిచి వెళ్లారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల ఎగవేత కేసులో విజయ్ మాల్యాను భారత్ ఆర్థిక నేరగాడిగా ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరూ లండన్‌లోనే ఉంటూ తమపై ఉన్న కేసులను ఎదుర్కొంటున్నారు.



# ఏసిబి అధికారి ముసుగులో వసూళ్ళకు పాల్పడుతున్న ముఠాలోని ఐదుగురి సభ్యుల అరెస్టు






**వరంగల్, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

ఏసిబి డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న ఘరానా నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా, మరో ముగ్గురు నిందితులు పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను అలియాస్ వాసు(45), వేలమద్ధి గ్రామం, నల్లమాడ మండలం, సత్యసాయి పుట్టపర్తి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నవీన్ జేఆర్, హరోహళ్లీ తాలుకా, రాంనగర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, మంగళ రవీందర్, యశ్వంతపూర్, బెంగుళూర్, కర్ణాటక, మురళి, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రం, ఎన్. ప్రసన్న, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించగా, ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో వున్నారు. ఈ అరెస్టుకు సంబందించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ శాఖలలో ఉన్నత పదవులో పనిచేస్తున్నప్రభుత్వ అధికారులతో పాటు పదవీవిరమణకి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోని వారికి ఏసిబి డి.ఎస్పీనంటూ ఫోన్ చేసి మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు నుండి బయటపడాలంటే డబ్బులు ఇవాల్సి వుంటుంది అని బెదింపులకు పాల్పడి సులభంగా డబ్బు సంపాదించాలకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఎసిబి డీ. ఎస్పీ నంటూ బెదిరించి సుమారు 9 లక్షల 96 వేల రూపాయలను వివిధ మార్గాల్లో దోచేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ను, అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు. ప్రధాన నిందితుడున శ్రీనివాసులును పోలీసులు విచారించగా, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో 2002 సంవత్సరంలో మొదట ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలకు శ్రీకారం చూట్టాడు. మరో కొద్ది రోజులు నిందితుడు నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతములో జరిగిన పలు దొంగతనాల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యులను టార్గెట్ గా చేసుకొని వారి వద్ద దొంగ సొత్తు దాచి ఉంచారని బెదిరించి వారి నుండి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడటంతో సుమారు 50 కేసుల్లో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించారు. జైలులో నిందితుడు తన వ్యవహార శైలిని మార్చుకోకుండ జైలు నుండి విడుదలైన అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు, రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడటం తో పోలీసులు మరోమారు నిందితుడి అరెస్టు చేసి జైలుకు తరలించారు. నిందితుడు జైలు నుండి విడుదలైన అనంతరం మళ్ళీ సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంగా నకిలీ ఎసిబి డీ.ఎస్పీగా అవతారం ఎత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇతనిపై మొత్తం 19 కేసులు నమోదు అయి సుమారు రూ 50 లక్షలు పైగా దోపిడీకి పాల్పడగా , ఇందులో తెలంగాణ రాష్ట్రంలో 09 నేరాలు, ఆంధ్ర రాష్ట్రంలో 10 నేరాలకు పాల్పడ్డాడు. ఇందులో 8 కేసుల్లో అరెస్ట్ కాగా, మిగిలిన 11 కేసుల్లో వరంగల్ కమిషనరేట్ పరిధిలో మిల్స్ కాలనీతో పాటు 2021 సంవత్సరంలో స్టేషన్ ఘన్పూర్ అలాగే కరీంనగర్, హైదరాబాద్, రాచకొండ, రామగుండం, వికారాబాద్, జగిత్యాల, వనపర్తి లతో పాటు ఆంధ్రలోని కర్నూల్ జిల్లాలో జరిగిన 2 నేరాలలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ విధంగా బెదిరింపులకు పాల్పడుతూ దోచేసిన డబ్బును నిందితుడు ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసి విచారణలో వున్న మిగితా నిందితులతో పాటు, ప్రస్తుతం పరారీలో వున్న నిందితులతో కలసి ఆన్లైన్ బెట్టింగ్, గోవాలో కాసినో లలో జూదం ఆడటంతో పాటు గోవా, బెంగుళూరు ప్రాంతాల్లో వ్యభిచార గృహాల్లో ఖర్చు చేసేవాడని పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఘరానా మోసగాడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి డి.కవితని, వరంగల్ ఎసిపి ఎన్. శుబం ప్రకాష్ ఐపిఎస్, టాస్కోర్స్ ఎసిపి ఏ. మధుసూదన్ మరియు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎల్. పవన్ కుమార్, కె. శ్రీధర్, ఎల్. మంగిలాల్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి. రమేష్,ఎస్.ఐ లు ఎస్. మహేష్, ఎం. సురేష్ లను మరియు టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పి.ఎస్. సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు.

# గ్లోబల్ సమ్మిట్ బందోబస్తుపై రాచకొండ పోలీసుల భారీ సమీక్ష





**హైద్రాబాద్, 1డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, అన్ని వసతులపై రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన ఈ సమావేశంలో అదనపు డీజీ డి.ఎస్. చౌహాన్, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక్ ఐఏఎస్ తో పాటు అన్ని విభాగాల హెచ్చోడీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ, గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతంగా, సమయానికి పూర్తయ్యేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ దేశాలు మరియు రాష్ట్రాల నుండి వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలని, అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, ఇంటర్నెట్ సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉండాలని, రవాణా, పార్కింగ్, హెలిప్యాడ్లు, త్రాగునీరు వంటి సదుపాయాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అనుబంధ శాఖలకు సూచించారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని కూడా పేర్కొన్నారు. విమానాశ్రయం నుండి సమ్మిట్ వేదిక వరకు రహదారులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సమ్మిట్ ప్రాంతంలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు పారిశుద్ధ్యాన్ని బలోపేతం చేయాలని ఆయన ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసి ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని సంబంధిత శాఖలకు సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా పని చేయాలని కోరారు. గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగా పనులు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి అధికార బాధ్యత అని సీపీ సుధీర్ బాబు స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో డీసీపీ మహేశ్వరం నారాయణ రెడ్డి ఐపిఎస్, ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, ప్రేమ్ రాజ్, హెచ్‌ఎండబ్ల్యుఎస్ఎస్‌బీ ఎండి కె. అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, ఆర్అండ్‌బీ, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులతో పాటు అనేక శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు : ఖర్గే, జైరాం రమేశ్ ఫైర్

**హైదరాబాద్, డిసెంబర్ 1 (జై భీమ్ న్యూస్) :**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి ‘నాటకానికి’ తెరలేపారని ఆయన ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. “గడిచిన 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలా పెద్దది” అని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావేశాల్లోనే దాదాపు 12 బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తుచేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాల కన్నా తక్కువ సమయంలో, మరికొన్నింటిని అసలు చర్చ లేకుండానే పాస్ చేశారని విమర్శించారు. ‘రైతు వ్యతిరేక నల్ల చట్టాలు’, జీఎస్టీ, భారత పౌర భద్రతా నియమావళి వంటి వివాదాస్పద చట్టాలను పార్లమెంటులో బుల్డోజ్ చేశారని మండిపడ్డారు. మణిపూర్ హింసాకాండపై పార్లమెంటులో చర్చకు పట్టుబట్టినప్పుడు, విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు ప్రధాని మౌనంగానే ఉన్నారని ఖర్గే దుయ్యబట్టారు. ప్రస్తుతం జరుగుతున్న ‘ఎస్ఐఆర్’ ప్రక్రియలో పనిభారం కారణంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ‘ఓట్ల దొంగతనం’ వంటి తీవ్రమైన అంశాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబడుతున్నామన్నారు. ఇకనైనా బీజేపీ దారి మళ్లించే నాటకాలకు స్వస్తి పలికి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు, దేశ వనరుల దోపిడీ వంటి ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు. ఇదే అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. “ప్రధాని ఎప్పుడూ పార్లమెంటుకు హాజరుకారు, విపక్షాలతో చర్చించరు. కానీ, ప్రతి సమావేశానికి ముందు పార్లమెంట్ బయట నిలబడి దేశానికి గొప్ప సందేశాలు ఇస్తారు. సభ సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని కోరతారు. ఇదంతా కపటత్వం కాదా?” అని ప్రశ్నించారు. పార్లమెంట్ సజావుగా నడవకపోతే దానికి పూర్తి బాధ్యత ప్రధాని మొండి వైఖరిదేనని స్పష్టం చేశారు. “అందరికంటే అతిపెద్ద నాటకాలరాయుడు ప్రధానే” అంటూ జైరాం రమేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# అక్కడ నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది: ప్రియాంక చోప్రా




భారత చిత్ర పరిశ్రమ నుంచి హాలీవుడ్‌కు వెళ్లి గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన నటి ప్రియాంక చోప్రా, తన కెరీర్‌కు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్‌లో ఎన్నో విభిన్నమైన పాత్రలు పోషించినప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో, ముఖ్యంగా ఇంగ్లీష్ సినిమాల్లో తన ప్రయాణం ఇప్పుడే మొదలైందని ఆమె అన్నారు. ఒక నటిగా తనలోని సృజనాత్మక దాహం ఇంకా తీరలేదని, చేయాల్సింది చాలా ఉందని స్పష్టం చేశారు. 2015లో అమెరికన్ టీవీ సిరీస్ 'క్వాంటికో'తో హాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ప్రియాంక, ఆ తర్వాత 'బేవాచ్', 'ది మ్యాట్రిక్స్ రీసరెక్షన్స్', 'సిటాడెల్' వంటి పలు ప్రాజెక్టులతో అంతర్జాతీయ ప్రేక్షకులను మెప్పించారు. తాజాగా ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్ భవిష్యత్ ప్రణాళికలను పంచుకున్నారు. "ఒక కళాకారిణిగా హాలీవుడ్ సినిమాల్లో నేను ఇంకా ఎంతో చేయాల్సి ఉంది. నిజం చెప్పాలంటే, ఇప్పటివరకు నేను చేసింది చాలా తక్కువ. హిందీ సినిమా రంగంలో దాదాపు అన్ని జానర్లలోనూ నటించాను. ఇప్పుడు అదే స్థాయిలో అంతర్జాతీయ సినిమాల్లో, అది ఏ భాష అయినా సరే, విభిన్నమైన పాత్రలు చేయాలనుకుంటున్నాను" అని ప్రియాంక వివరించారు. కేవలం నటిగానే కాకుండా నిర్మాతగా కూడా తనదైన ముద్ర వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. సమాజంలో మార్పు తెచ్చే, ప్రేక్షకులను ఆలోచింపజేసే, వారిని కదిలించే కథలను తెరకెక్కించాలన్నది తన ఆశయమని అన్నారు. ఇందుకోసం 2015లో 'పర్పుల్ పెబుల్ పిక్చర్స్' అనే నిర్మాణ సంస్థను స్థాపించినట్లు గుర్తుచేశారు. ఈ సంస్థ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన రచయితలు, దర్శకులు, నటీనటులను ప్రోత్సహించాలనుకుంటున్నట్లు తెలిపారు. "నేను సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టినప్పుడు నాకు మార్గనిర్దేశం చేసేవారు గానీ, అండగా నిలిచేవారు గానీ ఎవరూ లేరు. ఏ తలుపు తట్టాలో, ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి. ఆ లోటును భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే ఈ సంస్థను ప్రారంభించాను. నాకు దొరకని అవకాశాన్ని, అండను ఇతరులకు అందించడమే నా లక్ష్యం. 'పానీ', 'వెంటిలేటర్', 'టు కిల్ ఎ టైగర్' వంటి చిత్రాల ద్వారా మేం అదే ప్రయత్నం చేస్తున్నాం. ప్రపంచానికి చెప్పాల్సిన మంచి కథలను వెలుగులోకి తీసుకురావడమే మా సంస్థ ముఖ్య ఉద్దేశం" అని ప్రియాంక తన మనసులోని మాటను పంచుకున్నారు. రెండు జాతీయ అవార్డులు, పద్మశ్రీ పురస్కారం అందుకున్న ఈ గ్లోబల్ ఐకాన్, తన ప్రయాణాన్ని మరింత విస్తృతం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.



# సమంత భర్త రాజ్ నిడిమోరు ఎవరు? ఆయన గురించి ఆసక్తికర విషయాలు!

స్టార్ హీరోయిన్ సమంత తన అభిమానులను, సినీ వర్గాలను ఆశ్చర్యపరుస్తూ రెండో వివాహం చేసుకున్నారు. బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరును ఆమె ఈరోజు పెళ్లాడారు. కోయంబత్తూరులోని ఈశా కేంద్రంలో ఉన్న లింగ భైరవి ఆలయంలో అత్యంత నిరాడంబరంగా వీరి వివాహ వేడుక జరిగింది. నిన్న రాత్రి నుంచే వీరి పెళ్లిపై సోషల్ మీడియాలో ఊహాగానాలు మొదలవగా, ఈ మధ్యాహ్నం సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెళ్లి ఫొటోలను పోస్ట్ చేసి, తాము పెళ్లి చేసుకున్నట్టు పూర్తి స్పష్టతనిచ్చారు. ఈ పెళ్లి వేడుకకు కేవలం 30 మంది అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైనట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సమంత ఎర్రటి చీరలో మెరిసిపోయారు. 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2' వెబ్ సిరీస్ సెట్స్‌లో కలుసుకున్న వీరిద్దరి మధ్య స్నేహం క్రమంగా ప్రేమగా మారింది. ఆ తర్వాత 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌లో కూడా సమంత నటించడంతో వీరి బంధం మరింత బలపడింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓ స్పోర్ట్స్ ఈవెంట్‌లో ఇద్దరూ కలిసి కనిపించడంతో వీరి డేటింగ్ వార్తలకు బలం చేకూరింది. రాజ్ నిడిమోరు (50) ప్రముఖ దర్శకుడు, రచయిత, నిర్మాత. తన స్నేహితుడు కృష్ణ డీకేతో కలిసి 'రాజ్ %ఛ% డీకే' పేరుతో ఇండస్ట్రీలో ఎంతో గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో 1975లో పుట్టిన రాజ్... ఎస్వీయూ కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఆ తర్వాత అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. సినిమాపై ఆసక్తితో ఉద్యోగాన్ని వదిలి, కృష్ణ డీకేతో కలిసి సినీ ప్రయాణం ప్రారంభించారు. 'గో గోవా గాన్', 'స్త్రీ', 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' వంటి విజయవంతమైన ప్రాజెక్టులతో దేశవ్యాప్తంగా పేరు సంపాదించారు. మీడియా అంచనాల ప్రకారం, రాజ్ నిడిమోరు ఆస్తి విలువ సుమారు రూ. 83-85 కోట్లు. ఇక సమంత ఆస్తి విలువ రూ. 100-110 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. సమంత (38)కు, రాజ్ నిడిమోరుకు ఇద్దరికీ ఇది రెండో వివాహం కావడం గమనార్హం. నటుడు నాగచైతన్యతో 2017లో వివాహం చేసుకున్న సమంత, 2021లో విడాకులు తీసుకున్నారు. మరోవైపు, రాజ్ నిడిమోరు తన మొదటి భార్య శ్యామలికి 2022లో విడాకులు ఇచ్చారు. కాగా, రాజ్ పెళ్లి వార్తలు బయటకు రాగానే ఆయన మాజీ భార్య "నిస్సహాయ స్థితిలో ఉన్నవారు నిస్సహాయమైన పనులే చేస్తారు" అంటూ సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ కొత్త జంటకు అభిమానులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# ఓటీటీ తెరపైకి బాలీవుడ్ హిట్.. 'థామా'

రష్మిక - ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రలను పోషించిన 'థామా', అక్టోబర్ 21వ తేదీన థియేటర్లకు వచ్చింది. దినేశ్ విజన్ - అమర్ కౌశిక్ నిర్మించిన ఈ సినిమాకి, ఆదిత్య సర్పోదర్ దర్శకత్వం వహించాడు. 100 కోట్లకి పైగా బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, చాలా వేగంగా 100 కోట్ల క్లబ్ లోకి చేరిపోయింది. బాలీవుడ్ లో బలమైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న రష్మికకి ఈ సినిమా గట్టి హిట్ నే ఇచ్చింది. హారర్ .. కామెడీ .. ఫాంటసీ టచ్ తో కొనసాగే ఈ సినిమాలో, లవ్ పాళ్లు ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. డిఫరెంట్ జోనర్లో డిజైన్ చేసుకున్న ఈ సినిమా, ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి ఎప్పుడు వస్తుందా? అని చాలామంది వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా రేపటి నుంచి 'అమెజాన్ ప్రైమ్'లో రెంటల్ విధానంలో అందుబాటులోకి రానుంది. అలోక్ గోయల్ ఓ జర్నలిస్ట్. అతను ఓ న్యూస్ ను కవర్ చేయడం కోసం తన మిత్రులతో కలిసి ఒక పర్వత ప్రాంతానికి వెళతాడు. అక్కడ అతనిపై ఒక ఎలుగుబంటి దాడి చేస్తుంది. బేతాళ జాతికి చెందిన యువతి 'తడ్కా' అతనిని కాపాడుతుంది. తన గూడెం ప్రజలు అతని ప్రాణాలకు హాని తలపెట్టడానికి ప్రయత్నించగా అప్పుడూ కాపాడుతుంది. అలోక్ ను ప్రేమించిన ఆమె, అతనితో కలిసి బయట ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. అప్పుడు ఏం జరుగుతుంది? అనేది కథ. ఓటీటీ వైపు నుంచి ఈ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

## మరోసారి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలు వివాదాస్పదం.. ఈసారి బ్రహ్మానందంపై!

సీనియర్ నటుడు, నటకిరీటి రాజేంద్రప్రసాద్ మరోసారి తన మాటలతో వివాదంలో చిక్కుకున్నారు. ఓ సినిమా వేడుకలో ఆయన తోటి సీనియర్ నటుడు బ్రహ్మానందంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. వేదికపై సరదాగా మొదలైన సంభాషణ కాస్తా హద్దులు దాటిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. "డాక్టర్ బ్రహ్మానందం గారు మాట్లాడిన తర్వాత నేను మాట్లాడటం సబబు కాదు" అన్నారు. దీనికి బ్రహ్మానందం సరదాగా స్పందిస్తూ "మేము కూడా మీ శిష్యులమే కదా" అని అన్నారు. వెంటనే రాజేంద్రప్రసాద్ "ముసలి ముండా కొడుకుని కదా నువ్వు" అనడంతో బ్రహ్మానందం ఆశ్చర్యంగా "ఎవరూ?" అని ప్రశ్నించారు. దీంతో తేరుకున్న రాజేంద్రప్రసాద్.. "నేను" అంటూ మాటను సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. అయితే రాజేంద్రప్రసాద్ ఇలా నోరు జారడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ పలు సందర్భాల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. నితిన్ హీరోగా నటించిన 'రాబిన్ హుడ్' సినిమా ఈవెంట్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కమెడియన్ అలీపై కూడా అసభ్య పదజాలం ఉపయోగించారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, కొన్నాళ్లుగా రాజేంద్రప్రసాద్ మాటతీరుపై సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో విమర్శలు వస్తున్నాయి. సీనియర్ నటుడిగా ఉండి ఇలా బహిరంగ వేదికలపై సంయమనం కోల్పోవడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.